


# కరపత్రం

SINCE 2014

శనివారం ఫిబ్రవరి 14, 2026 | సంపుటి : 2 | సంచిక : 129 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## ప్రజాభిమానమే విజయానికి కారణం

» అత్యధిక సీట్లు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు
» ఎక్స్ వేదికగా ఫలితాలపై సిఎం రేవంత్ స్పందన



**హైదరాబాద్,ఫిబ్రవరి13 :**
తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద- మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

» అత్యధిక మున్సిపల్స్‌లో హస్తం పార్టీ పాగా
» 64 మున్సిపాలిటీలతో ముందంజ
» 13 మున్సిపాలిటీలను దక్కించుకున్న బిఆర్ఎస్
» 7 కార్పోరేషన్లలో నాలుగింట కాంగ్రెస్ గెలుపు
» నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యం
» కొత్తగూడెంలో సత్తా చాటిన సిపిఐ
» బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి




2లో..

**హైదరాబాద్,ఫిబ్రవరి 13 :**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. నారాయణపేట మున్సిపాలిటీని ఆ పార్టీ దక్కించుకుంది. స్వతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు.



## పాలకమండళ్లు పటిష్టంగా ఉంటే అపచారాలు జరగవు

» రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించాలి
» గత ప్రభుత్వంలో జరిగిన అపచారాలు పునరావృతం కారాదు
» శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణను వర్చువల్‌గా ప్రారంభించిన పవన్

**అమరావతి,ఫిబ్రవరి13 :**
దేవాలయాల పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పాలక మండళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే దేవాలయాల్లో అపచారాలు జరగవని, రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పాలక మండళ్లపై ఉందని పవన్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలోనే ఎన్నో అపచారాలు జరిగాయన్నారు. నాటి పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తప్పులు జరిగేవి కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆలయ పాలక మండళ్లు గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అపచారాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ రోడ్డును వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి పవన్ కల్యాణ్ వర్చువల్ గా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఆలయాలు నాగరికతకు చిహ్నాలు అన్నారు. మన కళలు, మన వారసత్వం, మన సంస్కృతి, ధర్మ పరిరక్షణ ఆలయాలతో ముడిపడి ఉన్నాయి. అరుణాచలంలో గిరిప్రదక్షణ చేస్తారు అని తెలుసు.. నాకు గిరిప్రదక్షణ చేయాలని చాలా కోరిక ఉంది. దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు, భక్తుల కోరిక మేరకు త్వరలో శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి కచ్చితంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానన్నారు.. శివరాత్రికి రెండు రోజుల ముందు ఈ శ్రీకాళహస్తి గిరి ప్రదక్షణ మార్గాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు పవన్.. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణ అంశాన్ని చాలా నిర్లక్ష్యం చేసిందన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేవాదాయ మంత్రిగా రామనారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించాక ఆలయాల పరిరక్షణను ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళ్తున్నాం అన్నారు.

మిగతాద్ది 2 లో




## 'ఎన్ని విమర్శలు, వెటకారాలు చేసినా కాంగ్రెస్‌కే పట్టం కట్టారు'

**నిజామాబాద్:**
తమ పార్టీపై ఎన్నో విమర్శలు, వెటకారాలు మాట్లాడినా ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని, అదే ఇంతటి ఘన విజయానికి కారణమైందన్నార.

2లో..



## కల్తీ మద్యంపై అసెంబ్లీ వాడీవేడీ చర్చ

» సంపూర్ణ మద్యనిషేధం పేరుతో ఏరులా పారించిన వైసిపి
» అసెంబ్లీలో మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం

**అమరావతి,ఫిబ్రవరి13 :**
ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాల్లో కల్తీ మద్యంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు.



## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

» ఎక్కువ ఓట్లు..సీట్లు సాధించుకోగలిగాం
» కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం
» ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు

**హైదరాబాద్,ఫిబ్రవరి13 :**
మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు

2లో..

## కరీంనగర్‌లో గెలుపు పట్టరాని సంతోషాన్ని ఇచ్చింది: బండి సంజయ్

**కరీంనగర్:**
కరీంనగర్ కార్పొరేషన్ గెలవడం గొప్ప విషయం అని.. ఈ గెలుపు పట్టరాని సంతోషాన్ని ఇచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. మోదీపై నమ్మకంతో మాత్రమే కరీంనగర్ జనం గెలిపించారని.. ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చిందన్నారు. కరీంనగర్‌కు కేంద్రం ఏమీ ఇవ్వలేదనే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టామన్నారు. కరీంనగర్ ప్రజలు తమపై గురుతర బాధ్యత పెట్టారని.. ఐదేళ్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని బండి సంజయ్ అన్నారు. "హామీలిచ్చి నెరవేర్చని కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారు ఓటర్లు. నా జీవితంలో మర్చిపోలేని రోజు ఇది. ఒకనాడు రెండు సీట్లతో బీజేపీ ప్రస్థానం ప్రారంభమైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై కోట్ల రూపాయలు వెదజల్లారు. మా పార్టీ కార్యకర్తలకు కూడా ఫోన్లు చేసి లక్షలిస్తామన్నారు. మేం మ్యాజిక్



ఫిగర్ దాటాం ఆల్రెడీ. ఇండిపెండెంట్స్ గా గెల్చినవారు కూడా మాకు మద్దతిస్తారు.ఎంఐఎం పార్టీకి పట్టున్న ప్రాంతాల్లో కాషాయ జెండా ఎగురేసిన పార్టీ బీజేపీ" అని బండి సంజయ్ పేర్కొన్నారు.

2లో..

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

» భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
» బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
» డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
» సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
» 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
» మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్




**హైదరాబాద్,ఫిబ్రవరి13 :**
మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి.

మిగతాది 2లో

## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ

» బకాయిలపై అధికార, విపక్షాల పరస్పర విమర్శలు
» ప్రభుత్వ తీరుపై మండిపడ్డ విపక్ష నేత బొత్స
» బొత్స తీరును తప్పు పట్టిన మంత్రి లోకేశ్
» నిరసనగా వైసిపి సభ్యుల వాకౌట్

**అమరావతి,ఫిబ్రవరి13 :**
ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి వాకౌట్ చేసింది.



మిగతాది 2లో

## కరీంనగర్‌లో గెలుపు పట్టరాని సంతోషాన్ని ఇచ్చింది: బండి సంజయ్

**కరీంనగర్:**
కరీంనగర్ కార్పొరేషన్ గెలవడం గొప్ప విషయం అని.. ఈ గెలుపు పట్టరాని సంతోషాన్ని ఇచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. మోదీపై నమ్మకంతో మాత్రమే కరీంనగర్ జనం గెలిపించారని.. ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చిందన్నారు. కరీంనగర్‌కు కేంద్రం ఏమీ ఇవ్వలేదనే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టామన్నారు. కరీంనగర్ ప్రజలు తమపై గురుతర బాధ్యత పెట్టారని.. ఐదేళ్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని బండి సంజయ్ అన్నారు."హామీలిచ్చి నెరవేర్చని



కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారు ఓటర్లు. నా జీవితంలో మర్చిపోలేని రోజు ఇది. ఒకనాడు రెండు సీట్లతో బీజేపీ ప్రస్థానం ప్రారంభమైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై కోట్ల రూపాయలు వెదజల్లారు. మా పార్టీ కార్యకర్తలకు కూడా ఫోన్లు చేసి లక్షలిస్తామన్నారు. మేం మ్యాజిక్ ఫిగర్ దాటాం ఆల్రెడీ. ఇండిపెండెంట్స్ గా గెల్చినవారు కూడా మాకు మద్దతిస్తారు.ఎంఐఎం పార్టీకి పట్టున్న ప్రాంతాల్లో కాషాయ జెండా ఎగురేసిన పార్టీ బీజేపీ" అని బండి సంజయ్ పేర్కొన్నారు.



## మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

» వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం
» ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం

**గద్వాల,ఫిబ్రవరి13 :**
తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే.

మిగతాది 2లో

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

మొదటి పేజీ తరువాయి

ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80–90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చె÷–లలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700–800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

మొదటి పేజీ తరువాయి

8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కూడా దాదాపుగా హస్తం పార్టీ ఖాతాలో పడే అవకాశం ఉంది. రెండు స్థానాల్లో బీజేపీ.. ఒక స్థానంలో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇందులో నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా, కొత్తగూడెంకార్పోరేషన్‌లో సిపిఐ ఆధిక్యంలో ఉంది. కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్ల నుంచి 2 వేల 225 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. రామగుండం కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. బీఆర్ఎస్ 13 స్థానాలకే పరిమితం అయింది. మంచిర్యాల కార్పొరేషన్‌ను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. 39 డివిజన్లలో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. 8 స్థానాల్లో బీఆర్ఎస్, 4 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉంది. కరీంనగర్ కార్పొరేషన్?లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. మొత్తం 66 స్థానాల్లో 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉండగా, 14 కాంగ్రెస్, 11 ఇతరులు, ఎంఐఎం 5, బీఆర్ఎస్ 7 డివిజన్లలో ఆధిక్యంలో ఉండటం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కమ్యూనిస్టుల హవా నడిచింది. అయితే హంగ్ మాత్రం తప్పలేదు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు దక్కాయి. మిగతా చోట బీఆర్ఎస్ 8, బీజేపీ, సీపీఎం చెరో స్థానం, స్వతంత్రులు ఆరు చోట్ల గెలిచారు. సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్ ఆఫర్ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉంటే మద్దతిస్తామని.. మేయర్ సీటును కూడా సీపీఐకే ఆయన ఆఫర్ చేయడం విశేషం. బీఆర్ఎస్ ఆఫర్‌తో ఇప్పుడు బంతి సీపీఐ కోర్టులో ఉంది. నల్గొండ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అదరగొట్టింది. కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 10 స్థానాలు, బీజేపీ 02, స్వతంత్రులు ఒక స్థానంలో విజయం సాధించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ ముందుకెళుతోంది. మొత్తం 60 డివిజన్లకు గాను 30కి పైగా స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. ఇప్పటికే 12 డివిజన్లలలో బీజేపీ గెలిచింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 30 డివిజన్లకు కౌంటింగ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ కార్పొరేషన్‌లో ఆధిక్యం కనబర్చింది. కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్లలో గెలిచింది. బీఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ నాలుగు, ఎంఐఎం ఒక స్థానం కైవసం చేసుకున్నాయి. 31 నుంచి 60 డివిజన్లకు సంబంధించిన కౌంటింగ్ కొనసాగుతుంది.

## మున్సిపోల్స్‌లో భారీ విజయం సిఎం రేవంత్‌కు ప్రియాంక అభినందన

ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేక్యంగా అభినందించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి తెలియజేశారు సీఎం రేవంత్.

## ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

**– 75 శాతం స్థానాల్లో విజయం ఆషామాషీ కాదు**
**– ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తాం: పిసిసి చీఫ్ మహేష్ కుమార్**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ద్వారా మరోమారు సత్తా చాటిందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ గెలుపొందిన క్రమంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో శుక్రవారం నిజామాబాద్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ గెలిపించారని..మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 75 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామని అన్నారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడిన ప్రజలు కాంగ్రెస్ ని ఆదరించారని అన్నారు. బిజెపి, బిఆరెస్, ఇంకా అన్నీ పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు మహేష్ కుమార్ గౌడ్. నిజమాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి, ఎంఐఎం పార్టీలు లబ్దిపొందాయని అన్నారు.సీఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, కరెంట్ ప్రజలకు అందుతున్నాయని..వచ్చే జీహెచ్ఎంసి ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా గెలుస్తాంమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారంలోకి వస్తామని..నిజమాబాద్ కార్పొరేషన్ లో 28 సీట్లు గెలుస్తామని ఆశించాం.. కానీ అలా జరగలేదని అన్నారు. ఎన్నికల్లో ఎంఐఎంకి దూరంగా ఉన్నామని.. అభివృద్ధి కోసం ఏదయినా కఠిన నిర్ణయం తీసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు .

## నేరేడుచర్లలో జనసేన బోణీ

జనసేన పార్టీ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరిచింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో జనసేన అభ్యర్థి ఘన విజయం సాధించారు. 14వ వార్డులో జనసేన తరఫున పోటీ చేసిన విజయలక్ష్మి ఆరూరి 60 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగుర వేసింది. ఈ గెలుపుపై ఇప్పటికే పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. కాగా.. ఈ మున్సిపాలిటీలో మొత్తం 15 స్థానాలకు గానూ 9 వార్డుల్లో కాంగ్రెస్, 5 వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపొందగా, ఒక వార్డును జనసేన దక్కించుకుంది. అయితే.. విజయలక్ష్మి గెలపుతో తెలంగాణలోని జనసేన కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణలో ఇప్పటివరకు ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి.

## ‘ఎన్ని విమర్శలు, వెటకారాలు చేసినా కాంగ్రెస్‌కే పట్టం కట్టారు’

మొదటి పేజీ తరువాయి

మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో భాగంగా నిజమాబాబ్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు మహేష్ కుమార్ గౌడ్. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయి. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ గెలిపించారు. మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 70 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచాం. ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడినా ప్రజలు కాంగ్రెస్‌ని ఆదరించారు. 75 శాతం మున్సిపాలిటీలు కాంగ్రెస్ చేతికి వచ్చాయి.

బీజేపీ, బీఆర్ఎస్ ఇంకా అన్ని పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదు. నిజమాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టిన బీజేపీ, ఎంఐఎంలు లబ్ధిపొందాయి. సీఎం రేవంత్, మంత్రులు, ప్రజల కోరికలను నెరవేర్చేలా పాలిస్తున్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, విద్యుత్ వంటి పథకాలు ప్రజలకు బాగా చేరువయ్యాయి. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ గెలుస్తాం. రానున్న రోజుల్లో జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా గెలుస్తాం.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారంలోకి వస్తాం’ అని ధీమా వ్యక్తం చేశారు.

## పాలకమండళ్లు పటిష్టంగా ఉంటే అపచారాలు జరగవు

మొదటి పేజీ తరువాయి

నిరాదరణకు గురైన ఎన్నో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని.. భక్తులు కోరుకుంటే ఏజెన్సీలో కూడా ఆలయాలు నిర్మించాలన్న ఆయన గొప్ప సంకల్పానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు పవన్ కల్యాణ్..శివరాత్రి తర్వాత గిరిప్రదక్షణ మార్గంలో మొక్కలు నాటుతామని.. శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రూ. 10 కోట్లు వెచ్చించి సిమెంటు రోడ్డు నిర్మించామన్నారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు.. అటవీ శాఖ ఆధ్వర్యంలో గిరిప్రదక్షణ మార్గానికి ఇరు వైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం శ్రీకారం చుట్టబోతున్నాం అన్నారు.. శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ ద్వారా ప్రతి భక్తుడికి కైలాసగిరి ప్రదక్షణ చేసిన పుణ్యఫలం దక్కాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్నారు.సంక్షేమ ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదని ఆధ్యాత్మిక ఆంధప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని.. ఇందుకోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. 15,016 ఆలయాలకు పాలకమండళ్లను వేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే సుమారు వెయ్యి ఆలయాలకు పాలమండళ్లను నియమించామని చెప్పుకొచ్చారు. మిగిలిన వాటిపైనా దృష్టి సారిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు.

# మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

మొదటి పేజీ తరువాయి

జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరఫున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటిరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.

## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్‌అయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతు న్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి ప్రభుత్వం నుంచి సరైన సమాధ్యానం రాకాపోవడంతో సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ ’రూ.8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇప్పటికి కేవలం రూ.700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ.7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది’ అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ?’అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నాం’ అని చెప్పారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ’గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి’ అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? ’విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది. నేను మాట్లాడిన దానికి అన్నీ ఆధారాలు సభ ముందు ఉంచుతాం అని అన్నారు.

## కల్తీ మద్యంపై అసెంబ్లీ వాడీవేడీ చర్చ

మొదటి పేజీ తరువాయి

కల్తీ మద్యంపై ఏపీ అసెంబ్లీలో వాడీవేడిగా చర్చలు జరుగుతున్నాయి. కల్తీ మద్యానికి సంబంధించి 29 కేసులు నమోదు చేశామని తెలిపారు. కల్తీ మద్యం తరలింపునకు ఉపయోగించిన 34 వాహనాలను సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి తీసుకొచ్చిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై 31,081 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసుల్లో రవాణాకు ఎన్‌డీపీఎల్ అక్రమ రవాణాకు ఉపయోగించిన 10,232 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. కల్తీ మద్యం స్కాంపై 13 ల్యాబ్‌లలో సిట్ అధికారులు పరిశీలించిన తర్వాతే విచారణ చేస్తున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఎన్నికల ముందు సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి తర్వాత రేట్లు పెంచారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో మద్యం ధర పెంచారని.. చాలా మంది ఈ ధరలు చెల్లించలేక జంగారెడ్డిగూడెం లాంటి చోట కల్తీ మద్యం తాగి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సరఫరాను నాడు అంతా ఒక మాఫియాలా చేశారని ఆరోపించారు. ములకల చెరువు కల్తీ మద్యం కేసులో వైసీపీ హయాంలో మంత్రులుగా పనిచేసిన వారు కూడా నిందితులుగా ఉన్నారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడ కల్తీ లిక్కర్ సరఫరా జరగకుండా నవోదయం పేరుతో క్యాంపెయిన్ చేస్తున్నామన్నారు.

జగన్ హయాంలో దశలవారీ మద్యం నిషేధమని చెప్పి తుంగలో తొక్కిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కేసులో ముద్దాయిల్లో విజయసాయి రెడ్డి ఒకరిగా ఉన్నారని ప్రస్తావించారు. కింగ్ పిన్, ఆయన వెనుక ఉన్న కింగ్ ఎవరో ఈ కేసులో బయటకు రావాలని చెప్పారు. రూ.3,500 కోట్ల స్కాంలో 360 రోజులయినా బెయిల్ ఇవ్వమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని అన్నారు.

కేసుపై సిట్ అధికారులు విచారణ చేస్తున్నారని.. ఈ స్కాంలో రూ.3500 కోట్లు కుంభకోణం జరిగినట్లుగా తెలుస్తోందన్నారు. మద్యం ధర పెంచితే తాగరనే సాకుతో నాణ్యమైన మద్యాన్ని మందుబాబుల నుంచి దూరం చేశారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యాన్ని రూ.99లకే అందిస్తోందని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో తప్పు చేశారని.. నాటి ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన విధానం మంచిది కాదని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.?

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

మొదటి పేజీ తరువాయి

మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హాంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం ఫిబ్రవరి 14, 2026

# జగిత్యాల జిల్లా మునిసిపల్ ఎన్నికల ఫలితాలు

మారంపల్లి సత్యం, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

జగిత్యాల జిల్లాలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. జగిత్యాల జిల్లా ధర్మపురిలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించి క్లీన్ స్వీప్ కొట్టేసింది. జగిత్యాలలో స్వతంత్ర అభ్యర్థుల హవా కొనసాగింది. కోరుట్లలో కాంగ్రెస్ 17 స్థానాల్లో గెలిచింది. మెట్ పల్లిలో బీజేపీ పది స్థానాల్లో విజయం సాధించి చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునే ప్రయత్నం చేస్తోంది. రాయికల్ మున్సిపల్ లో ఐదుగురు అభ్యర్థులు బీజేపీ పార్టీ తరపున గెలుపొంది చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్ల వివరాలు ఇలా ఉన్నాయి.




### మెట్ పల్లిలో గెలుపొందిన అభ్యర్థులు...

మెట్ పల్లి మున్సిపల్ లో ఒకటో వార్డు నుంచి ఓంకారి నవీన్ (కాంగ్రెస్), రెండో వార్డు జక్కం లక్ష్మి (బీఆర్ఎస్), మూడో వార్డు బత్తుల నరేష్ (కాంగ్రెస్), నాలుగో వార్డు పందిరి రమేష్ (స్వతంత్ర), ఐదో వార్డు పుదుకారం దివ్య కిషోర్ రెడ్డి (బీజేపీ), ఆరో వార్డు బంగారు కాళ్ల నీరజ (బీఆర్ఎస్), ఏడో వార్డు ధర్మపురి స్వరూప (బీజేపీ), ఎనిమిదో వార్డు దీవకొండ మానస (బీఆర్ఎస్), తొమ్మిదో వార్డు నుండి బొడ్ల వసుధ నాగేష్ (బీజేపీ), పదో వార్డు నునుగొండ నరేష్ (కాంగ్రెస్), 11వ వార్డు రెబ్బాసు మహేష్ (స్వతంత్ర), 12వ వార్డు సుమాయ తబుస్సుమ్ (స్వతంత్ర), 13వ వార్డు గుడికందుల అజయ్ (కాంగ్రెస్), 14వ వార్డు నుంచి దొనికెల శిరీష నవీన్ (బీజేపీ), 15వ వార్డు నుంచి అరిగెల శిరీష రాకేష్ (బీజేపీ), 16వ వార్డు నుండి అరిసె వనజ మురళీ (బీజేపీ), 17వ వార్డు నుండి మైలారపు లింబాద్రి (కాంగ్రెస్), 18 వ వార్డు నుండి చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, 19వ వార్డు నుంచి బొడ్ల ఆనంద్ (బీజేపీ), 20వ వార్డు నుంచి మాసుల ప్రవీణ్ (కాంగ్రెస్), 21వ వార్డు నుంచి కాజా అజీముద్దీన్ (స్వతంత్ర), 22వ వార్డు అంగడి పురుషోత్తం (బీఆర్ఎస్), 23వ వార్డు నుంచి కోయల్కర్ స్రవంతి లింగేశ్వర్ (బీజేపీ), 24వ వార్డు నుంచి పూదరి జ్యోతి (బీఆర్ఎస్), 25వ వార్డు నుంచి ఆశ్ర ఫర్విన (బీఆర్ఎస్), 26వ వార్డు నుంచి బొడ్ల రమేష్ (బీజేపీ) తరపున విజయం సాధించారు.

### కోరుట్లలో...

ఒకటో వార్డులో మాధవి (బీఆర్ఎస్), 2వ వార్డులో హుమేర కౌసర్ (కాంగ్రెస్), 3వ వార్డులో మోర్తాడ్ లక్ష్మీనారాయణ (కాంగ్రెస్), 4వ వార్డులో తెడ్డు శ్రీజ (కాంగ్రెస్), 5వ వార్డులో సోరుపక రమాదేవి (బీజేపీ), 6వ వార్డులో శిరీష (కాంగ్రెస్), 7వ వార్డులో గుగ్లవత్ శ్రీకాంత్ (బీజేపీ), 8వ వార్డులో తోట గంగాధర్ (కాంగ్రెస్), 9వ వార్డులో అభ్యర్థి ఎడ్ల జల (కాంగ్రెస్), 10వ వార్డులో దాసరి సునీత (కాంగ్రెస్), 11వ వార్డులో కస్తూరి లక్ష్మీనారాయణ (బీజేపీ), 12వ వార్డులో గడ్డమీది పవన్ (కాంగ్రెస్), 13వ వార్డులో తిరుమల వసంత (కాంగ్రెస్), 14వ వార్డులో రెంజర్ల కళ్యాణి (కాంగ్రెస్), 15వ వార్డులో మహమ్మద్ అబ్దుల్ హఫీజ్ (బీఆర్ఎస్), 16వ వార్డులో పొట్ట సురేందర్ (బీఆర్ఎస్), 17వ వార్డులో సోగ్రబీ (కాంగ్రెస్), 18వ వార్డులో అబ్దుల్ రహీం (కాంగ్రెస్), 19వ వార్డులో మొహ్మద్ మోషిన్ (బీఆర్ఎస్), 20వ వార్డులో చిట్యాల లక్ష్మీనారాయణ (కాంగ్రెస్), 21వ వార్డులో షానాజ్ సుల్తానా (స్వతంత్ర), 22వ వార్డులో టేకుల శిరీష (బీఆర్ఎస్), 23వ వార్డులో పుప్పాల ఉమాదేవి (కాంగ్రెస్), 24వ వార్డులో శీలం జయలక్ష్మి (కాంగ్రెస్), 25వ వార్డులో కలాల రాధ (బీజేపీ), 26వ వార్డులో అన్నం లావణ్య (కాంగ్రెస్), 27వ వార్డులో తిరుమల వాసు (బీజేపీ), 28వ వార్డులో వెంకటేష్ (బీఆర్ఎస్), 29వ వార్డులో యాటం పద్మ (కాంగ్రెస్), 30వ వార్డులో షాహిద్ (కాంగ్రెస్), 31వ వార్డులో ఏలుగురి శ్వేత (బీఆర్ఎస్), 32వ వార్డులో వసీం ఉరేమన్ (బీఆర్ఎస్), 33వ వార్డులో రుద్ర సుజాత (బీజేపీ)లు విజయం సాధించారు.

### జగిత్యాలలో...

ఒకటో వార్డు చెట్టే గంగాధర్ (స్వతంత్ర), రెండో వార్డు నుంచి దయాల చంద్రకళ శంకర్ (స్వతంత్ర), 3వ వార్డు రాగుల ప్రదీప్ (కాంగ్రెస్), 4వ వార్డు క్యాదాసు నవీన్ (కాంగ్రెస్), 5వ వార్డు వేముల శ్రీనివాస్ (బీజేపీ), 6వ వార్డు చీటి లక్ష్మి నారాయణ (స్వతంత్ర), 7వ వార్డు కోరుకంటి రాము (బీఆర్ఎస్), 8వ వార్డు తోట హరీష్ (బీఆర్ఎస్), 9వ వార్డు వారణాసి మల్లవ్వ (స్వతంత్ర), 10వ వార్డు చాంద్ పాషా (కాంగ్రెస్), 11వ వార్డు దేవేందర్ నాయక్ (బీఆర్ఎస్), 12వ వార్డు ప్రశాంతరావు- (కాంగ్రెస్), 13వ వార్డు సిరికొండ వరలక్ష్మీ (స్వతంత్ర), 14వ వార్డు బొల్లారపు స్వప్న (స్వతంత్ర), 15వ వార్డు సరిత (కాంగ్రెస్), 16వ వార్డు దుమాల రాజ్ కుమార్ (కాంగ్రెస్), 17వ వార్డు ఖాజా కమాలుద్దీన్ (కాంగ్రెస్), 18వ వార్డు కూతురు శేఖర్ (కాంగ్రెస్), 19వ వార్డు ఏనుగుల లావణ్య(స్వతంత్ర), 20వ వార్డు కూతురు రాజేష్ (కాంగ్రెస్), 21వ వార్డు సిరికొండ పద్మ (కాంగ్రెస్), 22వ వార్డు అరవ లక్ష్మి (స్వతంత్ర), 23వ వార్డు మమత రెడ్డి (స్వతంత్ర), 24వ వార్డు పవిత్ర (స్వతంత్ర), 25వ వార్డు సామల్ల జమున (స్వతంత్ర), 26వ వార్డు పులి రమ శ్రీధర్ (స్వతంత్ర), 27వ వార్డు గంగ లక్ష్మి (కాంగ్రెస్), 28వ వార్డు బైర్నేని భాగ్య(స్వతంత్ర), 29వ వార్డు తోపారపు లావణ్య రజనీకాంత్ (కాంగ్రెస్), 30వ వార్డు షాహినా బేగం (కాంగ్రెస్), 31వ వార్డు రాజీయొద్దీన్ (ఎంఐఎం), 32వ వార్డు బదుగు పద్మ రాజేందర్ (కాంగ్రెస్), 33వ వార్డు సుజాత (కాంగ్రెస్), 34వ వార్డు అయూబ్ ఖాన్ (ఎంఐఎం), 35వ వార్డు జీనత్ పర్వీన్ మున్నా (స్వతంత్ర), 36వ వార్డు కోరే జయ (కాంగ్రెస్), 37వ వార్డు కొక్కు అనిత (బీజేపీ), 38వ వార్డు పిట్ట ధర్మరాజు -- (కాంగ్రెస్), 39వ వార్డు బోల్సని శ్రీనివాస్ (కాంగ్రెస్), 40వ వార్డు అడువాల జ్యోతి (కాంగ్రెస్), 41వ వార్డు గుండారపు సాయి కిరణ్ (కాంగ్రెస్), 42వ వార్డు నాగరాజు (బీజేపీ), 43వ వార్డు సమీండ్ల వాణి (కాంగ్రెస్), 44వ వార్డు ఆవారి పవిత్ర శివ కేసరి బాబు (బీఆర్ఎస్), 45వ వార్డు మానస జ్ఞానేశ్వర్ (బీజేపీ), 46వ వార్డు అనీస్ కుతేజ్ (స్వతంత్ర), 47వ వార్డు మొహమ్మద్ వసికుద్దీన్ అన్సారీ (కాంగ్రెస్), 48వ వార్డు కొండ అరుణ (బీజేపీ), 49వ వార్డు సిరిపురం శ్రీలత శ్రీనివాస్ (బీజేపీ), 50వ వార్డు మూలస్థం లావణ్య మహేష్ (కాంగ్రెస్) గెలుపొందారు.

### రాయికల్ మున్సిపల్ లో...

రాయికల్ మున్సిపల్ లో 1వ వార్డు నుంచి తోపారపు ప్రశాంతి (బీజేపీ), 2వ వార్డులో కట్కం రవీందర్ (బీఆర్ఎస్), 3వ వార్డులో భూక్య రమేష్ నాయక్ (కాంగ్రెస్), 4వ వార్డులో తురగ సౌజన్య (బీఆర్ఎస్), 5వ వార్డులో కునారాపు మానస (బీజేపీ), 6వ వార్డులో వేముల మౌనిక (బీజేపీ), 7వ వార్డులో ఎలిగేటి లతిక (బీఆర్ఎస్), 8వ వార్డులో పల్లికొండ గంగాధర్ (కాంగ్రెస్), 9వ వార్డులో బత్తిని మహేశ్వరీ (స్వతంత్ర), 10వ వార్డు మచ్చ గంగాలక్ష్మీ (కాంగ్రెస్), 11వ వార్డు పుర్రె శ్రీధర్ (బీజేపీ), 12వ వార్డులో కల్లెడ చిన్న ధర్మపురి (బీజేపీ) గెలుపొందారు.

### ధర్మపురిలో క్లీన్ స్వీప్...

ధర్మపురి మున్సిపల్ పరిధిలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 1వ వార్డు నుంచి అయ్యోరి వేణుగోపాల్, 2వ వార్డు సంఘనభట్ల సంతోషి, 3వ వార్డు ఇందారపు రామయ్య, 4వ వార్డు కొమురెల్లి పవన్ కుమార్, 5వ వార్డు వేముల నాగలక్ష్మి, 6వ వార్డు ముడుసుల ప్రశాంత్, 7వ వార్డు వంకుధోత్ విజయ్ బాబు, 8వ వార్డు జంజిరిజానీ సువర్ణ, 9వ వార్డు వీరవేణి నాగలక్ష్మి, 10వ వార్డు ఆనంద్ సంగి, 11వ వార్డు జక్కు పద్మ, 12వ వార్డు చుక్క సంధ్య, 13వ వార్డు చిపిరి శెట్టి రాజేష్, 14వ వార్డు వేముల రమాదేవి, వొజ్జల లక్ష్మణ్ లు గెలుపొందారు.

## ఎల్లంపేట మున్సిపాలిటీ బీఆర్ఎస్ కైవసం




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీని బీఆర్ఎస్ (దీ=హా) కైవసం చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు గాను బీఆర్ఎస్ 12, కాంగ్రెస్ 8, బీజేపీ 4 స్థానాలను దక్కించుకుంది. బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు అవిరాళంగా కృషి చేశారు.

## ఇక క్యాంప్ రాజకీయాలు

## »అధికారం కోసం ఉద్రిక్తత




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

వాతావరణం నెలకొంది. మొత్తం 20 వార్డులు ఉండగా కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 7, బీజేపీ 3 వార్డుల్లో విజయం సాధించారు. అలాగే ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ దక్కకపోవడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఓ స్వతంత్ర అభ్యర్థిని తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీలసులు లాఠీఛార్జ్ చేశారు.

## తెలంగాణ 'పుర' ఫలితాలు.. కాంగ్రెస్‌దే పైచేయి

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఫలితాలు ఒక్కొక్కటిగా వెల్లడవుతున్నాయి. ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాల ప్రకారం మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ (జశీఅస్త్రతీవం) పార్టీ విజయం సాధించింది.ఏ పార్టీకి.. ఏ మున్సిపాలిటీ..కాంగ్రెస్: నేరేడు చర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు, చిట్యాల, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, చెన్నూరు, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, రామాయంపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, కల్వకుర్తి, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మధిర, అశ్వారావుపేట, ఇల్లెందు, ములుగు, యాదిగిరి గుట్ట, ఆలేరు

## నుమాయిష్ వాణిజ్య, సాంస్కృతిక వికాసానికి రోల్ మోడల్

- నుమాయిష్ ను జిల్లాలకు విస్తరించాలి
- నిమాయిష్ బహుమతుల ప్రదానోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 కరపత్రం ప్రతినిధి**

దేశ వ్యాప్తంగా ఖ్యాతి గడించిన నాంపల్లి నుమాయిష్ కేవలం ఒక వ్యాపార ప్రదర్శన మాత్రమే కాదని, అది మన రాష్ట్ర వాణిజ్య, సాంస్కృతిక వికాసానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో గురువారం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, ఈ ప్రదర్శనకు ఇప్పటి వరకు 20 లక్షలకు పైగా సందర్శకులు వచ్చారని, ఇది హైదరాబాద్‌పై ప్రజలకు ఉన్న మక్కువను, నుమాయిష్‌పై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల చిన్న, మధ్య తరగతికి చెందిన వ్యాపారులు ఉత్పత్తి చేసిన వస్తువులను విక్రయించుకునేందుకు మన నుమాయిష్ వేదిక కావడం సంతోషకరంగా ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు జిల్లాలకు ఎగ్జిబిషన్ ను విస్తరించాలని సూచించారు. 1938లో స్థాపించిన ఈ నుమాయిష్ అనాడు 100 స్టాళ్లతో మొదలై, నేడు 1050 స్టాళ్లకు చేరడం మన పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమని తెలిపారు. వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదగడంలో నుమాయిష్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. చార్మినార్, గోల్కొండ, బిర్యానీ తరహాలోనే 'నుమాయిష్' హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌లో అంతర్భాగమైంది. ఇది భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పే వేదిక. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉన్న ఉత్పత్తులు ఇక్కడ కొలువుదీరడం వల్ల ఇది ఒక 'మినీ ఇండియా'ను తలపిస్తోంది. మన గంగా-జమునా తెహజీబ్‌కు ఇది నిలువుటద్దం అని ఆయన అన్నారు.వ్యాపారం ద్వారా వచ్చిన ఆదాయాన్ని తిరిగి సమాజానికి అందించడం గొప్ప విషయం. ముఖ్యంగా 19 విద్యా సంస్థలను నడుపుతూ, 30 వేల మంది విద్యార్థులకు, అందులోనూ మహిళా విద్యకు పెద్దపీట వేయడం ఎగ్జిబిషన్ సొసైటీ చేస్తున్న అద్భుతమైన కృషికి నిదర్శనమని వెల్లడించారు. నుమాయిష్ ద్వారా వచ్చిన ప్రతి రూపాయిని నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు వినియోగించడం అభినందనీయమని అన్నారు. నుమాయిష్‌లో సందర్శకులకు ఉత్తమ సేవలను అందించిన స్టాల్ నిర్వాహకులు, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులకు బహుమతులను ప్రధానం చేశారు. 86వ నుమాయిష్ మరింత విజయవంతంగా, అద్భుతంగా జరగాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సుఖేష్ రెడ్డి, సెక్రటరీ బీఎన్. రాజేశ్వర్, ట్రెజరర్ ఎన్. సంజీవ్ కుమార్, జాయింట్ సెక్రటరీ టి. చంద్రశేఖర్, ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ అడ్వైజర్ పి. హరినాథ్ రెడ్డి, కన్వీనర్ బి.అనురాధ, తదితరులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పిచ్చారు

. ప్రజా తీర్పు.. మా ప్రభుత్వ పాలనకు నిదర్శనం!
. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం: మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఫిబ్రవరి 13: కరపత్రం ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, ఈ ఫలితాలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏ ఎన్నికలైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలు మాకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాలను గెలుచుకోవడం ప్రజలు ప్రభుత్వ పాలన పట్ల ఎంత సంతృప్తిగా ఉన్నారో చెబుతోందన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని మంత్రి పేర్కొన్నారు. ఇక్కడ మొత్తం 19 స్థానాలకు గాను 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని చెప్పారు. ఇది పార్టీ శ్రేణుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని కొనియాడారు. ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన విమర్శలను ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వారి తీర్పుతో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పారని జూపల్లి వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఫలితాల ఊపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని, అక్కడ కూడా ప్రజలు ఇదే తరహా తీర్పును ఇవ్వబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
శనివారం ఫిబ్రవరి 14, 2026

# గ్రామ అభివృద్ధి కోసం బాధ్యతతో ఆలోచించాలి లేనిపోని ఆరోపణలు సహించం

» కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం స్పష్టం



**కరపత్రం ప్రతినిధి బంట్వారం ఫిబ్రవరి 13**
గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని, నిరాధారమైన ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే మాత్రం సహించబోమని పోచారం వెంకటేశం,మండల అధ్యక్షులు, భారత జాతీయ కాంగ్రెస్ అన్నారు. ఈరోజు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కోసం తాము ఎప్పుడూ ముందుంటామని, ప్రజలకు మేలు చేసే పనులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం, రాజకీయ కక్షలతో లేనిపోని ఆరోపణలు చేస్తే వాటిని సహించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. నిజాలు తెలుసుకోకుండా, వాస్తవాలు పరిశీలించకుండా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ప్రజల మధ్య అనవసర అపోహలు సృష్టించడం గ్రామ అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందని హెచ్చరించారు. 12వ వార్డులో బోర్ మోటార్ విషయంలో తాము ఎలాంటి అభ్యంతరం ఆబ్జెక్షన్ వ్యక్తం చేయలేదని పోచారం వెంకటేశం స్పష్టంగా తెలిపారు. అయినప్పటికీ చెరువు కాలువను కబ్జా చేశారని తనపై ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఆ ప్రాంతంలో తనకు స్వంత భూమి ఉందని, ఆ భూమికి సంబంధించిన కొన్ని సమస్యలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందని తెలిపారు. అవి క్లియర్ అయిన తర్వాత, రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మాత్రమే తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. తాము ఎప్పుడూ ప్రజలకు ఇబ్బంది కలిగించే నిర్ణయాలు తీసుకోలేదని, అక్కడ నివసిస్తున్న ప్రజలు తమ బంధువులేనని ఆయన చెప్పారు. అటువంటి పరిస్థితుల్లో తమపై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల మధ్య అపఖ్యాతి కలిగించడం సరికాదని మల్లేశానికి హెచ్చరిక చేశారు చెరువు కట్ట వెడల్పు అంశంపై కూడా ఆయన స్పష్టత ఇచ్చారు. తన చేను దగ్గర చెరువు కట్ట ఎంత వెడల్పు ఉందో ప్రత్యక్షంగా చూసి మాట్లాడాలని సూచించారు. చెరువు నుంచి చెరువు కట్ట వరకు నడుచుకుంటూ వెళ్లి పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి ఎవరికైనా స్పష్టంగా తెలుస్తుందన్నరు. ఎవరి పొలం దగ్గర ఎంత వెడల్పు ఉందో, ఎవరు నిబంధనల మేరకు ఉన్నారో అందరికీ అర్థమవుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పోచారం వెంకటేశం అన్నారు. అభివృద్ధి పనులను అడ్డుకునే విధంగా తప్పుడు ఆరోపణలు చేయడం వల్ల గ్రామానికి నష్టం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గ్రామ సంక్షేమం, ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ అన్ని విషయాలను కాంగ్రెస్ నాయకుల సమక్షంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రజలకు, మీడియాకు వివరంగా తెలియజేశామని ఆయన తెలిపారు. ఇకపై కూడా గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని, అయితే లేనిపోని ఆరోపణలు చేస్తే తగిన రీతిలో సమాధానం ఇస్తామని పోచారం వెంకటేశం స్పష్టం చేశారు

# నేరేడుచర్ల 14వ వార్డులో జనసేన అభ్యర్థి సరికొప్పుల విజయలక్ష్మి విజయం



**కరపత్రం ప్రతినిధి నేరేడుచర్ల, ఫిబ్రవరి 13:**
మున్సిపల్ ఎన్నికల్లో నేరేడుచర్ల 14వ వార్డు నుంచి జనసేన పార్టీ తరపున పోటీ చేసిన సరికొప్పుల విజయలక్ష్మి నాగేశ్వర రావు గెలుపొందారు. ఈ సందర్భంగా జనసేన నుంచి గెలుపొందిన విజయలక్ష్మీ నాగేశ్వర్ రావుకు విబిజి ఫౌండర్ మడిపడిగె రాజు అభినందనలు తెలియజేశారు. విజయలక్ష్మి గెలుపునకు సహకరించిన ఓటర్లకు, జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విజయలక్ష్మీ కి పార్టీ టికెట్ ఇచ్చి ఎన్నికల్లో గెలిపించే విధంగా తొడ్పాటు అందించిన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విబిజి ఫౌండర్ మడిపడిగె రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సైబరాబాద్ పోలీస్ ల 23 ఏళ్ల ప్రస్థానం..

» అధికారులు కట్టుదిట్టమైన పనితీరు, సమర్థతతో కమిషనరేట్‌కు విశిష్ట స్థానం డిజిపి శివధర్ రెడ్డి
» అత్యాధునిక సాంకేతికతతో ప్రత్యేక గుర్తింపు
» టీ హబ్ లో పూర్వ సీపీలకు సన్మానం
» సైబరాబాద్ పోలీస్ చరిత్ర,







**కరపత్రం ప్రతినిధి శేరిలింగంపల్లి**
సైబరాబాద్ పోలీస్ సేవల 23 ఏళ్లు... ఆధునిక పోలీసింగ్‌కు ప్రతీకగా ఎదిగిన కమిషనరేట్
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం టీ–హబ్‌లో ప్రత్యేక స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు.
ముఖ్య అతిథిగా డీజీపీ శివధర్ రెడ్డి హాజరుకాగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్‌తో పాటు మాజీ కమిషనర్లు, సీనియర్ రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. మాజీ డీజీపీ డా. ఎం. మహేందర్ రెడ్డి, ఎస్. ప్రభాకర్ రెడ్డి, ద్వారకా తిరుమలరావు, స్పెషల్ హోం సెక్రటరీ సీవీ ఆనంద్, వి. నవీన్ చంద్ర, సందీప్ శాండిల్యా తదితరులు కమిషనరేట్ అభివృద్ధి ప్రయాణాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కమిషనర్లు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగర అవసరాలకు అనుగుణంగా సాంకేతిక ఆధారిత ఆధునిక పోలీసింగ్ అమలు చేయడం ద్వారా సైబరాబాద్ పోలీస్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. ప్రజలతో సాన్నిహిత్యం, పారదర్శకత, వేగవంతమైన సేవలే సమర్థ పోలీసింగ్‌కు బలమని పేర్కొన్నారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ సైబరాబాద్‌లో సేవలందించిన అధికారులు కట్టుదిట్టమైన పనితీరు, సమర్థతతో కమిషనరేట్‌కు విశిష్ట స్థానం తీసుకువచ్చారని, అంతర్జాతీయ స్థాయిలో కూడా సైబరాబాద్ పోలీసింగ్‌కు గుర్తింపు లభించడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. మాజీ డీజీపీ డా. మహేందర్ రెడ్డి 2003 మెట్రోపాలిటన్ చట్టం కింద కమిషనరేట్ ఏర్పాటుతో ఆధునిక పోలీసింగ్‌కు బలమైన పునాది పడిందని గుర్తుచేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెందిన సైబరాబాద్ ప్రాంతంలో పరిశ్రమలతో సమన్వయం, సైబర్ భద్రత బలోపేతం, సాంకేతిక వినియోగం ద్వారా ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ చరిత్ర, ముఖ్య విజయాలు, ప్రాధాన్య కార్యక్రమాలను ప్రతిబింబించే ప్రత్యేక స్లైడ్ షోను ప్రదర్శించగా, అనంతరం అతిథులను సన్మానించారు.
మొత్తంగా, రెండు దశాబ్దాలకు పైగా సాగిన ప్రయాణంలో సాంకేతికత, సమన్వయం, ప్రజా సేవలను ఆధారంగా చేసుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధునిక పోలీసింగ్‌కు ఒక ప్రమాణంగా నిలుస్తోందని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు.

# మహాశివరాత్రి మహా జాగరణ ప్రాంగణం సందర్శన,దర్శనం



**కరపత్రం ప్రతినిధి తూ.గో.జిల్లా అనపర్తి/పెదకాకాని):**
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మహా వంశీ కృష్ణ ఆధ్వర్యంలో "శివోహం"కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి జాగరణ యొక్క ముఖ్య ఉద్దేశం,శివ తత్వం ప్రచారం, భక్తితత్వం దాని అంతరార్థం ప్రజలకు చెప్పాలనే ఉద్దేశంతో మహా అద్భుతంగా ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బాపట్ల నియోజకవర్గం పెదకాకాని నంబూరు దశావతార టెంపుల్ గ్రౌండ్స్ లో మహా గ్రూప్స్ అధినేత మారెళ్ళ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివోహం మహాశివరాత్రి మహా జాగరణ సందర్భంగా ఏర్పాట్లు చేస్తున్న ప్రాంగణం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సందర్శించి, స్వామివారిని దర్శించుకున్నారు.

# రెండు రోజుల పాటు మర్పల్లి రైల్వే గేటు మూసివేత ఫిబ్రవరి 14 ఉదయం నుంచి 16 ఉదయం వరకు రాకపోకలు నిలిపివేత



**కరపత్రం ప్రతినిధి బంట్వారం ఫిబ్రవరి 13**
మర్పల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు ముఖ్య సమాచారం. దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్వే పట్టాల మరమ్మత్తు పనుల నేపథ్యంలో మర్పల్లి రైల్వే గేటును తాత్కాలికంగా మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. నేటి నుంచి అనగా ఫిబ్రవరి 14 ఉదయం 6 గంటల నుండి ఈ రైల్వే గేటు పూర్తిగా మూసివేయబడుతుందని వెల్లడించారు. రైల్వే పట్టాల భద్రతతో పాటు ప్రయాణికుల రక్షణ దృష్ట్యా ఈ మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి రైల్వే గేటు మూసివేత కారణంగా వాహనదారులు, పాదచారులు కొంత ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని రైల్వే సిబ్బంది విజ్ఞప్తి చేశారు.
ముఖ్యంగా పాఠశాల వాహనాలు, అత్యవసర సేవల వాహనాలు మరియు నిత్య ప్రయాణికులు తమ ప్రయాణ ఏర్పాట్లను ముందుగానే సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 16న గేటు తిరిగి ప్రారంభం రైల్వే పట్టాల మరమ్మత్తు పనులు పూర్తయిన అనంతరం ఫిబ్రవరి 16 ఉదయం 6 గంటలకు మర్పల్లి రైల్వే గేటును తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. రైల్వే అధికారులు చేపడుతున్న పనులకు ప్రజలు సహకరించి పనులు సజావుగా పూర్తయ్యేలా సహాయపడాలని కోరారు.

# సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ ని కలిసిన మిద్దెల



**కరపత్రం ప్రతినిధి శేరి లింగంపల్లి**
నూతనంగా ఏర్పడిన సైబరాబాద్ మునిసిపల్ తొలి కమిషనర్ జి సృజన ను బి ఆర్ ఎస్ శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు మిద్దెన మల్లారెడ్డి. నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లావుద్దీన్ పటేల్ , చారి లక్ష్మీ , కమల, రాము , షబ్బీర్ ముఖిద్ కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించగలరని సైబరాబాద్ కమిషనర్ ని క మిద్దెల మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించి అభివృద్ధికి సహకరిస్తాం అని తెలియపరచడం ఎంతో సంతోషకరమైన విషయమని మిద్దెల మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికలవేళ తంటాలు పడుతున్న ఆశావాహులు



**కరపత్రం ప్రతినిధి శేరి లింగంపల్లి**
గ్రేటర్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు చేరువ అవ్వటం కోసం మేమున్నాం అంటూ ముందుకు వస్తున్న కొందరు నాయకులు చేస్తున్న వింత ధోరణి దోమల నివారణ రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మన్నేపల్లి సాంబశివరావు ఆరోపించారు. ఇన్నాళ్లు ప్రజల బాగోగులు పట్టించుకోని అవకాశవాదులు ఇప్పుడు మేమేదో ఉద్ధరిస్తామనే భ్రమలో రోజుకో నాయకుడు వచ్చి దోమల మందు పేరుతో పలు రకాల రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడుతున్నారని ఆరోపించారు. డ్రైనేజ్ క్లీనింగ్ కాలనీలలో పేరుకుపోయిన చెత్త, దుమ్ము ఎత్తివేత పనుల పేరుతో డ్రైనేజ్ క్లీనింగ్ చేస్తున్నారు. ప్రజల అవసరాలు తీర్చాల్సిన మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే , కార్పొరేటర్ గా గెలిచిన నాయకులు చేయవలసిన పనులు ప్రజల బాగోగులు చూడవలసిన మునిసిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మునిసిపల్ కు సంబంధం లేని వ్యక్తులు బయట వ్యక్తులు నకిలీ రసాయనాలు పిచికారి చేస్తుంటే ఎమ్మెల్యేగా ఉనత పదవిలో ఉండి రిబ్బన్ కటింగ్లు దోమల మందు యంత్రాలను ప్రారంభించడం జరుగుతుంది. ఇట్టి పనుల్లో అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. బయట వ్యక్తులు పిచికారి చేసే రసాయనాల వల్ల ప్రజలకు ఏమైనా రోగాలు వ్యాపించి ఇబ్బందులు ఎదుర్కొంటే బాధ్యులు ఎవరని అనుమానం వ్యక్తం చేయటం జరిగింది. స్వార్థ ప్రయోజనాలకోసం ప్రజల ప్రాణాలతో చలగాటలు చేయటం మంచిది కాదని హెచ్చరిస్తున్నాం. రకరకాల రసాయనాలు పిచికారి చేస్తుంటే ప్రజల రోగాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ అధికారులు చేయాల్సిన పనులు ప్రైవేటు వ్యక్తులు చేస్తుంటే చూస్తుంటారా అధికారులకు బాధ్యత లేదా వీటిపై విచారణ జరపాలని ప్రజల తరపున డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి చర్యలు తీసుకునే విధంగా చూడాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు
మన్నేపల్లి సాంబశివరావు. ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# ప్రేమ పేరుతో హింస ఆపాలి.గీత మహేందర్,



**కరపత్రం ప్రతినిధి బంట్వారం ఫిబ్రవరి 13**
ప్రేమ పేరుతో జరుగుతున్న హత్యలు, ఆత్మహత్యలు సమాజాన్ని కలవరపెడుతున్నాయని గీత మహేందర్ పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, కులం, హోదా, ఆర్థిక స్థితి వంటి కారణాలతో ప్రేమికుల మధ్య విభేదాలు పెరిగి హింసాత్మక ఘటనలకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి తరువాత మోసం చేయడం, కుటుంబ లేదా సామాజిక ఒత్తిళ్ల కారణంగా వెనక్కి తగ్గడం, కొన్ని సందర్భాల్లో హత్యలకు పాల్పడడం వంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయని ఆమె అన్నారు. ఇటువంటి చర్యలు యువతలో తీవ్ర మానసిక కలతలకు కారణమవుతున్నాయని తెలిపారు. సినిమాలు, సామాజిక మాధ్యమాలు, ధారావాహికలు ప్రేమను సానుకూల దృక్పథంతో చూపించాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. కలిసి జీవించలేకపోతే పరస్పర గౌరవంతో విడిపోవడం నేర్చుకోవాలని, హింస ఏ సమస్యకూ పరిష్కారం కాదని స్పష్టం చేశారు. ప్రేమ కోసం హత్యలు గానీ, ఆత్మహత్యలు గానీ సరైన మార్గం కాదన్నారు. చరిత్రలో ఆదర్శంగా నిలిచిన దంపతులను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కారల్ మార్క్స్ జెన్నీ మార్క్స్, సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే, అలాగే డా. బి.ఆర్. అంబేద్కర్ రమాబాయి అంబేద్కర్ దంపతుల జీవితం ప్రేమ అనేది పరస్పర గౌరవం, నమ్మకం, అంకితభావానికి ప్రతీక అని తెలియజేస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రేమ హింసకు కాదు, సమాజ నిర్మాణానికి దోహదపడాలన్నదే తమ ఆశయమని గీత మహేందర్ స్పష్టం చేశారు. హింసను రూపుమాపుదాం ప్రేమను ప్రేమిద్దాం,

# "నిజం ఒకటే నిలుస్తుంది"అబద్ధం "ఒకరోజే మెరుస్తుంది" - మాజీ ఎమ్మెల్యే "సత్తి"



**కరపత్రం ప్రతినిధి తూ.గో.జిల్లా అనపర్తి):**
అనపర్తి గొలుగూరి బాపిరాజు విద్యా సంస్థల యాజమాన్యం రోడ్లు భవనాల శాఖకు చెందిన స్థలం ఆక్రమించడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేస్తున్న ఆరోపణలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఖండించారు. శుక్రవారం అనపర్తి వైయస్సార్సీపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆక్రమణ ఎవరు చేసిన మేము మద్దతు ఇవ్వమని, అయితే ఇతరులపై ఆరోపణలు చేసే ముందు ఎమ్మెల్యే తన గతాన్ని గుర్తుచేసుకోవాలని అన్నారు. 2017- 18 లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో స్వయంగా ఆయన దంపతులు అదే(ఆరోపిస్తున్న ఆక్రమణ)స్థలంలో శాస్త్రోక్తంగా పూజల నిర్వహించి మొక్కలు నాటాలని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఆక్రమణ స్థలం అనే విషయం తెలియకుండానే నక్షత్రవనం పేరుతో మొక్కలు నాటారా అని ప్రశ్నించారు. నిజం ఒకటే నిలుస్తుంది,అబద్ధం ఒకరోజే మెరుస్తుంది ఇది గుర్తుపెట్టుకో అంటూ ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే సతీ సమేతంగా 2017–18 లో శాస్త్రోక్తంగా పూజలు చేసి జిబిఆర్ విద్యాసంస్థల వద్ద నక్షత్ర వనంలో మొక్కలు నాటిన ఫోటోలు విడుదల చేశారు.